క్లుప్తంగా

జనసేన అధినేతతో భేటీ

ఖమ్మం రావర్తినగర్: జనసేన పార్టీ అధినేత పవన్‌కల్యాణ్‌తో ఆ పార్టీ ఖమ్మం అసెంబ్లీ కన్వీనర్ మిరియాల రామకృష్ణ బుధవారం హైదరాబాద్‌లోని పార్టీ కార్యాలయంలో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా ఖమ్మం జిల్లాలో పార్టీ పరిస్థితిని వివరించారు. నిరుద్యోగ యువత పార్టీపై ఆసక్తికరంగా ఉన్నారని తెలిపారు.

నివాళి..

ఖమ్మం రూరల్: బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి గంగవరపు విజయ్‌కుమార్ అని సీపీఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్ అన్నారు. రూరల్ మండలంలోని ఎంవీపాలెంలో విజయ్‌కుమార్ 25వ వర్ధంతిలో పాల్గొని నివాళులర్పించిన సందర్భంగా ఆయన మాట్లాడారు. అనంతరం పార్టీ ఆయన చేసిన సేవలను కొనియాడారు.ఈ కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేశ్, అజ్మీరా రామూర్తినాయక్, చందర్‌రావు, ఏలూరి భాస్కర్, రావెళ్ల వెంకటేశ్వరరావు, నాగయ్య తదితరులు పాల్గొన్నారు.

మార్కెట్ హమాలీ మృతి

నేలకొండపల్లి: వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయ హమాలీ లొడంగి పర్వతాలు (52) అనారోగ్యంతో బుధవారం మృతి చెందాడు. విషయం తెలిసిన డీసీసీబీ డైరెక్టర్ ఎం.మల్లిబాబుయాదవ్, వివిధ పార్టీల ప్రతినిధులు జెర్రిపోతుల సత్యనారాయణ, మేకల బాబు, మారిశెట్టి వెంకటేశ్వరరావు, మన్నె రవి, బాజా బసవయ్య, కురాకుల నాగేశ్వరరావు, లింగస్వామి, బాజా నాగేశ్వరరావు, మేకల శ్రీను, బొలం సత్యనారాయణ తదితరులు పర్వతాలు మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

మంత్రి సతీమణి ప్రచారం


14వ డివిజన్‌లో ప్రచారం చేస్తున్న వసంతలక్ష్మి

ఖమ్మంఅర్బన్: ఖమ్మం బీఆర్‌ఎస్ అభ్యర్థి, మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ విజయాన్ని కాంక్షిస్తూ ఆయన సతీమణి వసంతలక్ష్మి బుధవారం నగరంలోని 14వ డివిజన్‌లో ప్రచారం చేశారు. కార్పొరేటర్ కూరాకుల వలరాజు ఆధ్వర్యాన ఇంటింటికి తిరుగి ప్రచారం చేయగా, తొలుత మధురానగర్‌లోని సాయిమందిరంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డీసీసీబీ చైర్మన్ దంపతులు కూరాకుల నాగభూషణం – యాదమ్మ దంపతులతో పాటు పుల్లం రాజు తదితరులు పాల్గొన్నారు.

ఫిర్యాదులు గోప్యంగా ఉంచుతాం..

కామేపల్లి: ఎన్నికల సమయాన అక్రమాలకు అడ్డుకట్ట వేసేందుకు సీ–విజిల్ యాప్ ద్వారా ఫిర్యాదు చేయొచ్చని కామేపల్లి ఎస్సై ప్రవీణ్‌కుమార్ తెలిపారు. బుధవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ.. ఎన్నికల ప్రవర్తన నియమావళి ఉల్లంఘించిన, బెదిరింపు, ప్రలోభాలకు గురి చేసిన అనైతిక పద్ధతి ద్వారా ఓటర్లను ప్రభావితం చేసిన డబ్బులు, మద్యాన్ని ఓటర్లకు పంచిన వెంటనే రిటర్నింగ్ అధికారికి యాప్ ద్వారా ఫిర్యాదు చేయాలని సూచించారు. ఫిర్యాదుదారుడి వివరాలు గోప్యంగా ఉంచుతామని, పోలీసులకు అందరూ సహకరించాలని కోరారు.

నగరంలో సినిమాలు

తిరుమల	లియో
వినోద	భగవంత్ కేసరి
సాయిరాం	భగవంత్ కేసరి
ఆదిత్య	మ్యాడ్
శ్రీనివాస	భగవంత్ కేసరి
సుందర్	మిస్టరీ

- ఖమ్మంగాంధీచౌక్

ఖమ్మం రైతుబజార్, సమీకృత మార్కెట్

కూరగాయలు కేజీ ధర (రూ.ల్లో)		ఆకుకూరల కట్టలు (రూ.ల్లో)	
టమాట	24	బచ్చలికూర	2
వంకాయ	36		10
బెండకాయ	16	పాలకూర	3
పచ్చిమిర్చి	40		20
కాకర	36	చుక్కకూర	3
బోడ కాకర	80		20
బీర	36	తోటకూర	3
దొండ	24		20
పొట్లకాయ	36	గోంగూర	2
చిక్కుడు	86		10
గోరుచిక్కుడు	40	మెంతికూర	3
క్యాబేజీ	20		10
క్యాలీఫ్లవర్	26	కొత్తిమీర	1
ఆలుగడ్డ	24		20
చామగడ్డ	40	పుదీన	1
క్యారెట్	40		20
క్యాప్సికం	60	-ఖమ్మం వ్యవసాయం	

పోలింగ్‌కు.. పక్కా ప్లానింగ్!

పకడ్బందీ ఏర్పాట్లపై అధికారుల దృష్టి

- పోలింగ్‌కు ఉద్యోగుల సమాచార సేకరణ పూర్తి
- పాలేరులో 27 రూట్లకు గ్రీన్ సిగ్నల్
- 289 పోలింగ్ కేంద్రాలకు 1,445 మంది ఉద్యోగుల నియామకం
- వచ్చే నెల 3 నుంచి నామినేషన్ల ప్రక్రియ ప్రారంభం


పోలింగ్ విధులపై నిర్వహించిన శిక్షణకు హాజరైన ఉద్యోగులు

నేలకొండపల్లి: ఎన్నికల షెడ్యూల్ విడుదల కావడంతో అధికార యంత్రాంగం పోలింగ్ ఏర్పాట్లపై దృష్టి సారించింది. ఇప్పటికే రిటర్నింగ్, సహాయ రిటర్నింగ్ అధికారుల నియామకం పూర్తయింది. పోలింగ్‌కు అవసరమయ్యే ఉద్యోగ, ఉపాధ్యాయుల సమాచారం సేకరించి వివరాలను ఎన్నికల సంఘం పోర్టల్‌లో నిక్షిప్తం చేసే ప్రక్రియను ముమ్మరం చేశారు.

పాలేరులో 1,145 మంది ఉద్యోగులు..

పాలేరు నియోజకవర్గం అసెంబ్లీ పరిధిలో మొత్తం 289 పోలింగ్ కేంద్రాలకుగాను 1,445 మంది ఎన్నికల సిబ్బందిని నియమించారు. ప్రతీ పోలింగ్ కేంద్రానికి ప్రిసైడింగ్ అధికారి, సహాయ ప్రిసైడింగ్ అధికారితో పాటు ముగ్గురు సహాయ ప్రిసైడింగ్ సిబ్బంది చొప్పున ఐదుగురిని కేటాయించారు. అంతేకాక అదనంగా మరో 100 మందిని ఎంపిక చేసి డివిజన్‌లో అవసరాన్ని బట్టి విధులు కేటాయించేందుకు సిద్ధంగా ఉంచారు. ఈ మేరకు ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలో పని చేసే ఉద్యోగులు, టీచర్ల సమాచారం సేకరించి వారి పేరు, ఫోన్ల నంబర్లను ఎన్నికల సంఘం పోర్టల్‌లో నమోదు చేయనుండగా.. నమోదు ప్రక్రియ చివరి దశకు చేరుకుంది. కాగా, వీరికి సొంత మండలం, సొంత నియోజకవర్గం మినహాయించి బాధ్యతలు అప్పగిస్తారు. పోలింగ్‌కు ఒక రోజు ముందే సిబ్బంది కేంద్రాలకు చేరాల్సి ఉంటుంది.

కేంద్రాల్లో వసతులు..

పోలింగ్ సిబ్బంది ఒక రోజు ముందుగానే వారి కేంద్రాలకు సామగ్రితో చేరుకోనుండగా.. వారికి ఎలాంటి ఇబ్బంది కలగకుండా కావాల్సిన ఏర్పాట్లను చేయాలని ఇప్పటికే ఉన్నతాధికారులు ఆదేశాలు జారీ చేశారు. ప్రతి కేంద్రంలో వెలుతురుతో పాటు విద్యుత్, తాగు నీటి వసతి, మూత్రశాలలు ఉండేలా చూస్తున్నారు.

రిటర్నింగ్ అధికారులే కీలకం..

ఎన్నికల ప్రక్రియ ముగిసే వరకూ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారులే కీలకపాత్ర పోషించాల్సి ఉంటుంది. ఓటరు జాబితా ప్రకటించిన దగ్గర నుంచి అభ్యర్థి విజయం సాధించేంత వరకూ ఆర్‌ఓలు కట్టుదిట్టంగా పని చేయాల్సి ఉంటుంది. నవంబర్ 3 నుంచి నామినేషన్ల ప్రక్రియ ప్రారంభించాల్సి ఉన్నందున్న అందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. ఇప్పటికే ఇందుకు సంబంధించి పోలీస్ శాఖతో పాటు ఇతర అధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు.

డివిజన్‌లో 27 రూట్లు ఎంపిక..

పాలేరు నియోజకవర్గంలో ఎన్నికలకు మొత్తం 289 పోలింగ్ కేంద్రాలకు గాను, 27 రూట్లను ఎంపిక చేశారు. తిరుమలాయపాలెం మండలంలోని పోలింగ్ కేంద్రం 1 నుంచి 6 వరకు ఒక రూట్, ఖమ్మం రూరల్ మండలంలోని 7 నుంచి 16 వరకు మరో రూట్, కూసుమంచి మండలంలోని 17 నుంచి 21 వరకు ఇంకో రూట్, నేలకొండపల్లి మండలంలోని 22 నుంచి 27 వరకు ఒక రూట్‌గా అధికారులు గుర్తించారు. 27 రూట్లకు రూట్ ఆఫీసర్లను ప్రత్యేకంగా నియమించారు.

రాజ్యాంగ పరిరక్షణకు పోరాడాలి


సంతకాల సేకరణ చేస్తున్న కేవీపీఎస్ నాయకులు

తిరుమలాయపాలెం: రాజ్యాంగాన్ని పరిరక్షించేందుకు కేవీపీఎస్ కార్యకర్తలు పోరాటాలకు సిద్ధం కావాలని కేవీపీఎస్ రాష్ట్ర కమిటీ సభ్యుడు పాపిట్ల సత్యనారాయణ పిలుపునిచ్చారు. బుధవారం తిరుమలాయపాలెం మండల కేంద్రంలో రాజ్యాంగ పరిరక్షణ కోరుతూ కోటి సంతకాల సేకరణ కార్యక్రమం చేపట్టిన సందర్భంగా ఆయన మాట్లాడారు. బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం డాక్టర్ బీ.ఆర్ అంబేడ్కర్ రచించిన రాజ్యాంగాన్ని బడుగులకు అన్యాయం జరిగే విధంగా చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రాజ్యాంగ రక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కేవీపీఎస్ మండల అధ్యక్షుడు రాము, నాయకులు రాములు, శంకర్, కొమ్ము నాగేశ్వరరావు, ఉపేందర్, లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

నగరంలో మాజీ మంత్రి పర్యటన

ఖమ్మంవన్‌టౌన్: నగరంలో మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు బుధవారం విస్తృతంగా పర్యటించారు. తొలుత జిల్లా కాంగ్రెస్ నాయకుడు పాదిల రవికుమార్ ఆధ్వర్యాన జరిగిన సమావేశంలో పాల్గొన్నారు. అనంతరం ధంసలాపురంలో బీఆర్‌ఎస్ నాయకుడు మందడపు బ్రహ్మారెడ్డి, శ్రీనివాసనగర్‌లో ధనాల పేరయ్య, ప్రముఖ అడ్వకేట్ కొల్లి సత్యనారాయణ, పిల్లల డాక్టర్ మోపర్తి సురేష్‌బాబు, మాజీ కౌన్సిలర్ దొడ్డా అశోక్, మాజీ కార్పొరేటర్ కోటయ్యరాజు, నీలం అంజయ్య, ప్రముఖ వ్యాపారులు వెగ్గళం శ్రీనివాస్, కాళ్ల పాపారావు, సింగాల భిక్షం, నల్లమల్ల ఆనంద్‌లను కలిసి మద్దతు కోరారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు కమర్తపు మురళి, చావా నారాయణరావు, కొప్పెర ఉపేందర్, మాజీ కౌన్సిలర్లు వడ్డెబోయిన నర్సింహారావు, పాలకుర్తి నాగేశ్వరరావు, సాధు రమేష్‌రెడ్డి, శెట్టి రంగారావు తదితరులు పాల్గొన్నారు.

విధులపై అలసత్వం వహిస్తే చర్యలు


మాట్లాడుతున్న ప్రోగ్రాం అధికారి సుబ్బారావు

కామేపల్లి: ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని డీటీసీఓ, ఎన్‌సీడీ ప్రోగ్రాం అధికారి డాక్టర్ సుబ్బారావు బుధవారం సందర్శించారు. ఈ సందర్భంగా వైద్య సిబ్బందితో ప్రత్యేక సమావేశం నిర్వహించి మాట్లాడుతూ.. ఈ నెల 26 నుంచి ఆరోగ్య ఉపకేంద్రాల పరిధిలోని గ్రామాల్లో 30 ఏళ్లు దాటిన వారికి బీపీ, షుగర్, కేన్సర్ పరీక్షలు నిర్వహించి, అవసరమైన వారికి ప్రభుత్వం అందించిన మందులను అందించి మెరుగైన వైద్య సేవలు చేయబడునని తెలిపారు. ఎన్‌సీడీ ప్రోగ్రాం విజయవంతం చేయాలని, ఎన్‌సీడీ పట్ల వైద్య సిబ్బంది నిర్లక్ష్యం వహించొద్దని, విధుల పట్ల అలసత్వం వహిస్తే చర్యలు తప్పవని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది హెచ్‌ఈఓ దూప్‌సింగ్, రాజు, శ్రీనివాస్, నరేంద్ర నాయక్, రమణ, కళావతి తదితరులు పాల్గొన్నారు.

డిజిటల్ విధానంపై అవగాహన సదస్సు


కోనాయిగూడెంలో బల్బులు అందజేస్తున్న ఏఈ

నేలకొండపల్లి: విద్యుత్ వినియోగదారులు ఆన్‌లైన్ బిల్లుల చెల్లింపును సద్వినియోగం చేసుకోవాలని రాజేశ్వరపురం విద్యుత్ సంస్థ ఏఈ బాలాజీ సూచించారు. మండలంలోని కోనాయిగూడెంలో డిజిటల్ విధానంపై బుధవారం అవగాహన సదస్సు నిర్వహించిన సందర్భంగా ఆయన మాట్లాడారు. గతంలో కౌంటర్ల వద్దకు వెళ్లి బిల్లులు చెల్లించినట్లుగా నేడు ఉండాల్సిన పనిలేదని, ఈ డిజిటల్ పేమెంట్‌ను పద్ధతి ద్వారా సులభంగా చెల్లించవచ్చని తెలిపారు. విద్యుత్ చౌర్యం నియంత్రణకు ప్రతి ఒక్కరూ సహకరించాలని, సకాలంలో బిల్లులు చెల్లించి సహకరించాలని కోరారు. అనంతరం ఎల్‌ఈడీ బల్బులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డీలర్ వడ్డె సుబ్బయ్య, విద్యుత్ సిబ్బంది, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

ముదిరాజ్‌ల అభివృద్ధికి కృషి చేయాలి


కేక్ కట్ చేస్తున్న పిట్టల వెంకటనర్సయ్య

ఖమ్మం మయూరిసెంటర్: ముదిరాజ్‌ల అభివృద్ధికి కృషి చేయాలని తెలంగాణ ముదిరాజ్ మహాసభ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పిట్టల వెంకటనర్సయ్య కోరారు. శాసన మండలి చైర్మన్, ముదిరాజ్ మహాసభ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ బండ ప్రకాశ్‌ముదిరాజ్ జన్మదినాన్ని జిల్లా కమిటీ ఆధ్వర్యాన బుధవారం సంఘ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వెంకటనర్సయ్య మాట్లాడుతూ.. ప్రభుత్వం ద్వారా వచ్చిన ఎన్నో రకాల సంక్షేమ ఫలాలను ముదిరాజ్‌లకు అందించడంలో బండ ఎంతో కృషి చేశారని చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు రావుల హనుమంతరావు ముదిరాజ్, ఉపాధ్యక్షులు బి.సైదులు, పగడాల అనంతరాములు, నాయకులు పి.వెంకయ్య, చింతల వెంకన్న, చెన్నబోయిన వెంకన్న, నరసింహారావు, నాగేశ్వరరావు, గానవరపు వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

తుమ్మల తనయుడి మంతనాలు..

రఘునాథపాలెం: మండలంలోని కోయచలక, రేగులచలక పంచాయతీల్లోని మాజీ సర్పంచ్‌లు, ఉప సర్పంచ్, వార్డు సభ్యులతో కాంగ్రెస్ నాయకుడు తుమ్మల నాగేశ్వరరావు తనయుడు తుమ్మల యుగంధర్ బుధవారం రేగులచలకలో పంచాయతీ వార్డు సభ్యుడు యండపల్లి సత్యం ఇంటి వద్ద మంతనాలు చేశారు. బీఆర్‌ఎస్ వీడి కాంగ్రెస్‌లో రావాలని, కాంగ్రెస్‌లో కష్టపడి పనిచేసే వారి తగిన ప్రాధాన్యత ఉంటుందని చెప్పినట్లు తెలిసింది. వీరంతా స్థానిక నాయకత్వంలో పడక, మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ తమకు తగిన ప్రాతినిధ్యం ఇవ్వలేదని గత కొంతకాలంగా అలకబూనారు. ఒకట్రెండు రోజుల్లో తమ రెండు గ్రామాల నుంచి భారీ సంఖ్యలో పార్టీలోకి చేరనున్నట్లు నాయకులు చెప్పినట్లు తెలిసింది. ఈ సమావేశంలో మాజీ సర్పంచ్ వడ్డె ప్రసాద్, యండపల్లి సత్యం, కోయచలక ఉపసర్పంచ్ పూర్ణ తదితరులు ఉన్నారు.


శ్రీ స్తంభాద్రి లక్ష్మీనరసింహ స్వామి దేవస్థానంలో శ్రీగజలక్ష్మి అలంకరణలో అమ్మవారు


అన్నపూర్ణాదేవి అలంకరణలో శ్రీ వాసవీ కన్యకా పరమేశ్వరి అమ్మవారు


ఖమ్మంగాంధీచౌక్: జమ్మిబండపై శ్రీ లలితాదేవి అలంకరణలో అమ్మవారు

ఘనంగా దుర్గాదేవికి పూజలు

శ్రీదేవి శరన్నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని నాల్గో రోజు బుధవారం దుర్గాదేవికి భక్తులు భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారు భక్తులకు వివిధ రూపాల్లో దర్శనమివ్వగా.. అర్చకులు పూజలు చేశారు. అమ్మవారికి నైవేద్యం సమర్పించాక తీర్థప్రసాదాలు పంచి పెట్టి అమ్మవారి అవతారాల విశిష్టతను భక్తులకు వివరించారు. అనంతరం అమ్మవారి మండపాల వద్ద మండప నిర్వాహకులు అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు.

– సాక్షి నెట్‌వర్క్


రఘునాథపాలెం: చిమ్మపుడిలో అన్నదానం నిర్వహిస్తున్న ప్రజాప్రతినిధులు


ఖమ్మంగాంధీచౌక్: శ్రీ వాసవీ కన్యకా పరమేశ్వరి ఆలయంలో భక్తుల పూజలు

పోలింగ్ కేంద్రాల్లో సౌకర్యాలు కల్పించాలి


ఏర్పాట్లను పరిశీలిస్తున్న కేఎంసీ కమిషనర్ ఆదర్శ్ సురభి, తదితరులు

ఖమ్మంమయూరిసెంటర్: పోలింగ్ బూత్‌ల్లో కనీస సౌకర్యాలు కల్పించాలని, ఓటర్లకు ఎక్కడా అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు చేయాలని కేఎంసీ కమిషనర్, ఖమ్మం ఆర్‌ఓ ఆదర్శ్ సురభి అధికారులను ఆదేశించారు. బుధవారం నగరంలోని సెయింట్ జోసెఫ్ హైస్కూల్‌లో డిస్ట్రిబ్యూషన్ రిసెప్షన్ సెంటర్‌ను పరిశీలించిన సందర్శించిన సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈవీఎంల పంపిణీకి అవసరమైన సౌకర్యాలను త్వరితగతిన కల్పించి ఏర్పాట్లను పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కేఎంసీ ఈఈ కృష్ణాలాల్, ఎంఆర్‌ఓ స్వామి, డీటీ సంపత్ తదితరులు పాల్గొన్నారు.

రక్తదాన శిబిరాన్ని విజయవంతం చేయండి


ఎస్సైకు ఆహ్వాన పత్రిక అందిస్తున్న యూత్ సభ్యులు

నేలకొండపల్లి: మండలంలోని బైరవునిపల్లిలో ఈ నెల 22న జరగనున్న రక్తదాన శిబిరాన్ని విజయవంతం చేయాలని యూత్ సభ్యులు కోరారు. ఈ శిబిరానికి ముఖ్యఅతిథిగా రావాలని నేలకొండపల్లి ఎస్సై సతీశ్‌కు బుధవారం ఆహ్వాన పత్రికను అందించారు. ఈ సందర్భంగా యూత్ సభ్యులు మాట్లాడుతూ.. గ్రామంలో బాబుజగ్జీవన్‌రామ్, అంబేడ్కర్ యూత్ ఆధ్వర్యాన 22న మెగా రక్తదాన శిబిరం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పెద్ద సంఖ్యలో రక్తదాతలు హాజరై తాము చేసే సేవలో ప్రతి ఒక్కరూ పాలుపంచుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో యూత్ సభ్యులు ముకిడి రమేశ్, మాతంగి వీరబాబు, పోలంపల్లి వీరగోపి, బాలిన చందు తదితరులు పాల్గొన్నారు.

‘అట్ల బతుకమ్మ’ సంబరాలు

తెలంగాణ సంస్కృతి, సంప్రదాయానికి ప్రతీకగా జరుపుకునే బతుకమ్మ వేడుకల్లో భాగంగా 5వ రోజు అట్ల బతుకమ్మ సంబరాలు బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ రకాల పూలతో బతుకమ్మలను తయారు చేసి వాటిని మండల కేంద్రాల్లో పేర్చి దాని చుట్టూ తిరుగుతూ మహిళలు ఆటపాటలతో సందడి చేశారు. అనంతరం సమీప ప్రాంతాల్లోని చెరువులు, వాగుల్లో నిమజ్జనం చేశారు.

– సాక్షి నెట్‌వర్క్


ఖమ్మంగాంధీచౌక్: కొబ్బరికాయ కొట్టి వేడుకలను ప్రారంభిస్తున్న మంత్రి అజయ్‌కుమార్


ఖమ్మంగాంధీచౌక్: బతుకమ్మలతో ఉద్యాన శాఖ అధికారులు, ఉద్యోగులు


ఖమ్మంగాంధీచౌక్: బతుకమ్మ సంబరాల్లో పాల్గొన్న ఖమ్మం వ్యవసాయ మార్కెట్ ఉద్యోగులు


ఖమ్మంమయూరిసెంటర్: నగరంలోని ఫైవ్ ఎలిమెంట్స్‌లో బతుకమ్మ వేడుకలు


మామిళ్లగూడెంలో బతుకమ్మ సంబరాలు


తిరుమలాయపాలెం: ఎంపీడీఓ కార్యాలయంలో.. మహిళా ఉద్యోగుల సంబరాలు


ఖమ్మంమయూరిసెంటర్: నిమ్మతోటనగర్‌లో వినూత్నంగా పేర్చిన బతుకమ్మతో మహిళలు


ఖమ్మంరూరల్: మంగళగూడెంలో బతుకమ్మలతో వెళ్తున్న మహిళలు


ఖమ్మంఅర్బన్: 14వ డివిజన్‌లో బతుకమ్మ సంబరాల్లో పాల్గొన్న మహిళలు, చిన్నారులు


తిరుమలాయపాలెం: సోలిపురంలో నిర్వహించిన వేడుకలో పాల్గొన్న మహిళలు